
# అద్దము ప్రతిబింబము

సామవేదుల విజయలక్ష్మి



మార్చి నెలలో రెండో వారం. వేడి గాడ్పులు ఈ చెవిలోంచి ఆ చెవిలోకి కొడుతున్నాయి. మధ్యాహ్నం మూడు గంటలయి ఉంటుంది. పర్మిషన్ తీసుకొని ఆఫీసులోంచి బయటపడ్డాను. కోటీలో కావలసిన సామానులు కొనుక్కొని పధ్నాలుగో నంబరు బస్సు స్టాపుకు వచ్చాను. అంతా నిశ్శబ్దంగా ఉంది. బహుశః అప్పుడే బస్సు వెళ్ళిపోయి ఉంటుంది. ఉస్సురని నిట్టూరుస్తూ వెళ్ళి నీడలో నిలుచున్నాను, మొహానికి పట్టిన చెమట రుమాలుతో తుడుచుకొంటూ. ఉమెన్స్ కాలేజీలో చెట్టుమీద కాకులు కావుకావుమని అరుస్తున్నాయి. వాటి అరుపుల్లో కూడా ఒక లయ ఉంది. మల్లెపూల వాసన గాలిలో తేలి వచ్చింది. పక్కకి చూశాను. ఒక తల్లి, కొడుకూ కాబోలు నిలుచుని ఉన్నారు. ఆవిడకి ఇరవై అయిదేళ్ళుంటాయి. అందంగా ముడి చుట్టుకొని ఒకపక్క మల్లెపూలు తురుముకొంది. ఆ అబ్బాయికి మూడు నాలుగేళ్ళుండవచ్చు. ముద్దుగా, ఆరోగ్యంగా ఉన్నాడు. కాకుల అరుపూ, అప్పుడప్పుడు ఆ కుర్రాడు ముద్దుముద్దుగా తల్లి నడిగే ప్రశ్నలూ తప్ప అంతా నిశ్శబ్దంగా ఉంది. కాకుల అరుపు, మల్లెపూల సౌరభం, మామిడి పూత వాసన అన్నీ కలిసి ఓ వింత అనుభూతి కలగజేస్తున్నాయి. చిన్నతనపు తీయటి జ్ఞాపకాలు మనస్సులో మెదలసాగాయి. నదిలో ఈతలు, తోటల్లో దొంగతనంగా కాయలు కోసుకు తినడము, తోటమాలి కొట్టడానికి వస్తే చిలిపిగా ఏడిపించి పారిపోడము, పోటీలు పడి గాలిపటాలు ఎగరేసుకోడము, కుస్తీలు పట్టడము, మళ్ళా కలిసిపోయి ఒకరి భుజాల మీద ఒకరు చేతులు వేసుకొని బడికి పోవడము — అన్ని జ్ఞాపకం వచ్చాయి. అప్రయత్నంగా ఓ నిట్టూర్పు విడిచాను. ఘొంయుమంటూ ఒకటో నంబరు ప్రైయిలరు బస్సు దూసుకు పోవడంతో కల కరిగిపోయింది. కళ్ళకి

> మనస్సు అద్దంలాంటిది. ప్రతిబింబం బాగా లేకపోతే అద్దాన్ని శుభ్రం చేయవచ్చు కానీ ముఖాన్ని మార్చలేం. కానీ అద్దంలో పడ్డ ప్రతిబింబం అందంగా లేకపోయినా ఉన్నదని సరిపెట్టుకోవడం ఆత్మ వంచన. అలాగే లేమిపట్ల జాలి, సహాయంపట్ల చూపే కృతజ్ఞత . . . రెండూ నటనలే.



మిస్ డోరిస్ లిండ్‌నర్ తయారుచేసిన ప్రపంచ ప్రసిద్ధమైన పందెపు గుఱ్ఱం 'ఆర్కెల్' ప్రతికృతి

చెయ్యి అడ్డం పెట్టుకొని బస్సుకోసం చూశాను. నాకు కావలసిన బస్సు తప్ప అన్ని బస్సులూ వెళ్లిపోతున్నాయి. ఇంతలో నలుగురైదుగురు కాలేజీ అమ్మాయిలు వచ్చారు. వాళ్ల నవ్వులూ కేరింతలతో నిశ్శబ్దమంతా ఎగిరిపోయింది. అప్పుడే యౌవనంలోకి అడుగు పెట్టిన వాళ్ల కళ్లలోని రంగుల కల లింకా చెరిగిపోలేదు. నేనూ ఒకప్పు డలాగే బరువులూ, బాధ్యతలూ లేకుండా తిరిగినవాణ్నే; అందమైన కలలు కన్న వాణ్నే. ఆ కలలు రంగు రంగుల మబ్బుల్లాంటివి. వాటిని చూస్తూ ఉంటేనే ఆనందం. పట్టుకొందామంటే చేతిలోకి ఏమీ రాదు.

క్రమక్రమంగా మనుష్యులు రాసాగారు. బురఖాలు ధరించిన ముస్లిమ్ స్త్రీ లిద్దరూ, స్కూలు పిల్లలు ముగ్గురూ, మరో పది పదిహేను మంది వచ్చారు.

"రెండు రోజుల నించి తిండి లేదు. ఒక్క పైసా ధర్మంచెయ్, దొరా. నీ కాల్మొక్త." తల తిప్పి చూశాడు. నాకు పరిచయమైన ముసలవ్వ ఎదురుగా నిలిచి ఉంది. అప్పుడప్పుడు తా నక్కడికి రావడం, నేను దానికి ఒకటో రెండో పైసలు వెయ్యడం జరుగుతూనే ఉంటుంది. దాన్ని చూసినప్పుడల్లా నాకు పండి రాలిపోయే ఆకు గుర్తుకు వస్తుంది. జీవితంలో అది గడించిన అనుభవాల్లా ఉన్నాయి, దాని ముఖం మీది ముడతలు. ప్రపంచంలోని దరిద్రాన్నంతా మోస్తున్నట్టు వంగిపోయి ఉంది దాని నడుం. దీనాతిదీనంగా చూస్తున్న దాని కళ్లలోకి చూశాను. ఇంత ముసలితనంలోనూ అంత నికృష్టంగా ఎలా బతకగలుగుతూందో! నేను పర్సు తీయబోయి హిప్ పాకెట్‌లో చెయ్యి పెట్టేసరికి నోట్ల పొట్లు తగిలింది. దాన్ని తిరిగి హిప్ పాకెట్‌లోనే పెట్టేసి, షర్ట్ జేబులోంచి పర్సు తీశాను. కొన్ని రూపాయి నోట్లూ, ఒక అర్ధ రూపాయీ, కొన్ని పదిపైసల బిళ్లలూ ఉన్నాయి. చిన్న పైసలకోసం వెతుకుతున్నాను. ముసలిదానివైపు చూశాను. కళ్లలో దైన్యాన్ని నింపి ఆశగా నా వైపు చూస్తూంది. "నీ కాల్మొక్త—బాపూ" అంది. "బాపూ" అంటే నీ బానిసను అని — వీళ్లకి దాని అర్థం తెలుసా? ఆకలికి మనిషి బానిస అయినప్పుడు ఇంకొకరికి బానిసవడంలో చిన్నతన మేముంది?

"చిల్లర లేదవ్వా" అనబోయి దాని మొహం చూసి, పర్సులోంచి పది పైసలు తీసి దాని బొచ్చెలో వేశాను. "వెయ్యేళ్లు చల్లగుండాల, తండ్రీ" అంది చెయ్యెత్తి దండం పెడుతూ. 'పోనీలే, ముసలిది నా పేరు చెప్పుకుని ఇవా ళింత తింటుంది' అనుకొన్నాను. 'అన్నట్టు ఈ అవ్వతో ఓ కుర్రా డుండేవాడు కదూ! ఏమయాడు చెప్మా!' అనుకొని, "అవ్వా, నీతో ఓ పిల్ల డుండేవాడు కదూ? ఏడి వాడు? నీ కొడుకా?" అని అడిగాను.

(తరువాయి 34 వ పేజీలో)

ఉంది. ఈవేళ జీతాలందిన రోజు! ఎంతో సంతోషంగా ఉండవలసిన రోజు!

శాంత గుమ్మంలోనే నిల్చొని ఉంది.

"అమ్మయ్య! వచ్చారా! తొందరగా వస్తానని ఇంకా ఎందుకు రాలేదా అని బెంగపడి చస్తున్నాను."

"అబ్బో, ఎంత ప్రేమ నేనంటే! ఫస్టు తారీఖు కదూ!"

"బావుంది" అంటూ మూతి తిప్పుతూ లోపలికి వెళ్ళింది.

"ఇవేళ నేనేం తెచ్చానో చెప్పుకో చూద్దాం."

"పువ్వులూ, స్వీట్లూ, ఇంకా అదిగో సంచీలో కనపడుతున్నాయిగా కూరలు. ఇవేగా ఎప్పుడూ ఫస్టు తారీఖున తెచ్చేవి."

"ఊహూ! ఇంకోటి తెచ్చాను."

"మీరే చెప్పండి, బాబూ, నా కిప్పుడు ఓపిక లేదు." సంచీలోంచి చీర తీసి ఇచ్చాను.

"అబ్బో, ఎప్పుడూ లేంది ఏమిటి ఈవేళ నా మీద ఇంత ప్రేమ పుట్టు కొచ్చింది" అంది మురిపెంగా చీర చూసుకొంటూ.

"అది సరేకాని అసలయింది తియ్యండి. జీతం డబ్బు లెక్కడ పెట్టారు?"

"ఇదిగో, అదీ తీస్తాం. నేనేం దద్దమ్మని కాదులే. పర్సులో కొంత డబ్బుంచి మిగతా దంతా వెనక జేబులో పెట్టాను." వెనక జేబులో చెయ్యి పెట్టాను. గుండె గుభేలు మంది. అందులో జీతం డబ్బు ల్లేవు. నేను గాభరాగా వెతకటం చూసి శాంత మరింత గాభరాగా అడిగింది:

"ఏమండీ, ఏమయింది?"

"ఈ జేబులోనే పెట్టాను, శాంతా. బాగా గుర్తు. ఇప్పుడు చూస్తే లేవు."

"సరిగ్గా చూడండి. పర్సులో పెట్టే రేమో!"

పర్సులో చూశాను. నాలుగు రూపాయలూ, కొంత చిల్లరా ఉన్నాయి.

"లేదు. పర్సులో పెట్టలేదు. వెనక జేబులోనే పెట్టేను. బాగా గుర్తు."

సంచీలో వెతికాం. కూరగాయలన్నీ తిరగబోసి చూశాం. చీర మడత విప్పి చూశాం. ఉండబట్టలేక ఆఖరికి స్వీట్ పాకెట్ కూడా విప్పి చూశాం.

"మన పిచ్చి కాని వీటన్నిటిలోను ఎంత వెతికినా దొరుకుతాయిటండీ! ఏ వెధవో కొట్టేసి ఉంటాడు. ఎన్నిసార్లో చెప్పేను జాగ్రత్తగా ఉండమని. నా మాటంటే మీ కంత నిర్లక్ష్యం."

"వెళ్ళి పోలీస్ రిపోర్టు ఇచ్చి వస్తాను."

"వెళ్ళండి. అయినా నమ్మి నేమయినా పోతే పోలీస్ రిపోర్టు ఇచ్చినా లాభం. డబ్బులు పోతే మళ్ళా దొరుకుతాయుటండీ!"

"సరే, నే వెళ్ళొస్తా. తలుపేసుకో."

వచ్చినవేట్టే మళ్ళా బయలుదేరాను.

ఎవరు తీసి ఉంటారు? ఎవరు తియ్యడాని కవకాశముంది? బస్సులో పోయి ఉంటుందా? నేను బస్సుస్టాపుకి వచ్చిన దగ్గరనుండి జరిగిన సంఘటనలు గుర్తు తెచ్చుకొన్నాను. మొదట ఓ తల్లీ, కొడుకూ వచ్చేరు. వాళ్ళు తియ్యడాని కవకాశం లేదు. ఏమో, చెప్పలేం. ఈమధ్య కొంద రాడవాళ్ళు పిల్లల చేత దొంగతనాలు చేయిస్తున్నారట. చూడ్డానికి గౌరవస్థురాల్లాగే ఉన్నారు. అయినా బంగారపు గిన్నెలో పోసినా, వెండిగిన్నెలో పోసినా విషం విషమే! క్యూలో ఆ అమ్మాయి నన్ను తోసేసిందిగా! ఆవిడ గారు కాలేజీలో చదువుతూందో, జేబులు కొడుతూందో ఎవరు చూశారు? వలు గురూ కట్టకట్టుకొని, ప్లాన్ వేసుకొని వచ్చి ఉంటారు. ఇక పోతే ముసలమ్మ! అవును! ముసలమ్మ నాకు దగ్గరగా వచ్చింది. అప్పుడు నేను జేబులోంచి పర్సు తియ్యబోయి, హిప్ పాకెట్‌లోంచి నోట్ల పాకెట్ తీశాను. అప్పు డది చూసింది. నే నింకో వైపు చూడ్డంలో మెల్లిగా లాగేయలేదు కదా? మొన్న ఇలాగే ఎవరో ముసిలిది ఒకడి జేబు కొట్టేస్తూంటే పట్టుకొన్నారట. చెప్పలేం ఎవ రెటువంటి వారో? నేను వట్టి వెధవని. పాపం, ముసిలిది కదా అని ముందూ వెనకా చూడకుండా ధర్మం చేశాను. బస్సులో ఆ ముసిలిదాని మనవడు నా పక్కనే నిల్చొన్నాడుగా! వాడు చేసినా చెయ్యొచ్చు. నా పక్కనే నన్ను తగులుతూ నిల్చొన్నాడు. వెధవకి అడుక్కో డానికి నామోషీ కాని ఇలాంటి పనులు చెయ్యటానికి తయారు! ఆ బస్సులో ముసలా డొకడు దాపురించేడు. వాణ్ణి మాత్రం ఎవరు నమ్మమన్నారు? అంతా ఒక్కలాంటివాళ్ళే. దొంగబుద్ధులూ, కుళ్ళు మనసులూ...

పోలీస్ రిపోర్టు ఇచ్చి వచ్చాను. నెల్లాళ్ళు కష్టపడి సంపాదించిన నాలుగు వందల యాభై రూపాయలూ పోవడానికి నిమిషం పట్టలేదు. అందులో నాలు గాదివారాలూ ఓవర్‌టైమ్ చేసి సంపాదించిన డబ్బుకూడా ఉంది.

మరునాడు కాళ్ళీడ్చుకుంటూ ఆఫీసుకి వచ్చేను. నేను సీట్లో చతికిలబడ్డ తరవాత రాజారావు నా దగ్గిరికి వచ్చాడు.

"ఏమయ్యా, మహానుభావా, ఏమిటి సంగతి? ఇంట్లో కొంచెం ఎక్కువ తిని వచ్చా వేమిటి?"

"అసలే డబ్బు పోయి నే నేడుస్తుంటే నీ హాస్యాలేంటి మధ్యన?" విసుక్కొన్నాను.

డబ్బు పోయిందన్న మాట వినగానే చుట్టూరా పనిచేసుకుంటున్న మరో నలుగు రైదుగురు చుట్టూ మూగారు, ఏమయిం దేమయిందంటూ. నిన్న జరిగిన సంగతి అంతా చెప్పాను. అందరూ తలో సలహా ఇచ్చారు. "పోలీస్ రిపో ర్టిచ్చారా?" "ఆర్. టి. సి. వాళ్ళదగ్గిరకి వెళ్ళి ఆబస్సులో వెతికించలేకపోయారా?" "పోన్లెండి, నాలుగురూపాయలైనా నేరుగా ఉంచారు, బొత్తిగా కష్టనష్టం కాకుండా." మేనేజర్ రావడంతో అందరూ తమ సలహాలు ఆపేసి ఎవరి సీట్లో వాళ్ళు కూర్చొన్నారు.

మధ్యాహ్నం లంచవర్‌లో రాజారావు నా సీటు దగ్గిరికి వచ్చాడు.

"మొదట నేను వీళ్ళని అమాయకు లనే అనుకొన్నాను. ఇలాంటి వాళ్ళందర్నీ అమాయకులనుకోవడం మనదే పొర పాటు."


"అయితే నా మాట ఒప్పుకొన్నా నంటావు?"

నేనేం జవాబు చెప్పలేదు. తరవాత కాసే పిచ్చేస్తూ అన్నాను:

"ఆ గుంట వెధవ మాత్రం అన్యాయం తిన్నాడా? వెధవ నా మీద వాలిపోతూ నిల్చొన్నాడు. వాడు దొంగతనం చేస్తా డని ఎవరనుకొంటారు? నే నలా అనుకొనే వాణ్ణి కూడా కాదు. జాలి అనే బలహీనత ఒకటి ఏడ్చింది కదా!"

"నీ సంగతి నాకు తెలీదూ?" వెట కారంగా అన్నాడు.

నేనతన్ని పట్టించుకోకుండా అన్నాను:




చిత్రం—తుంగతుర్తి రామకుమార్ (హైదరాబాదు–20)

"లేవయ్యా లే. కడుపులో కొంచం పడితే మనసులో గుబులు కొంత తగ్గుతుంది."

"ఇప్పుడు నేను తిన్నా గొంతు దిగదు."

"ఎవర్రా వీడు! అన్నరాల్ కొంత డబ్బు పోయినందుకే ఇలా ఏడుస్తే ఎలా! రా, రా" అంటూ బలవంతంగా నన్ను కాంటీన్‌కి లాక్కుపోయాడు.

కాంటీన్‌లో ఇడ్లీ తింటూ నేనన్నాను:

"ఆ ముసలమ్మో, దాని మనవడో తీసి ఉంటారని నాకు గట్టి నమ్మకంరా."

"ఆ ముసలమ్మ పాపం, మూడు కాళ్ళది కదురా! అయినా దానిమీద నీ కెందుకు అనుమానం వచ్చింది?" తమాషాగా చూస్తూ అడిగాడు.

"దానికేమో వాడు తన వెంటే ఉండా లనీ, అడుక్కొని సంపాదించిన డబ్బు తన చేతిలోనే పొయ్యాలని దుగ్ధ. వీడి కేమో ఈ ముసిల్దాని నీడ వదిలితే చాలు, స్వేచ్ఛగా తిరగచ్చని బాధ."

"ఇద్దరి కిద్దరే నంటావు?"

"పిల్లద్దరే నేమిటి? చూస్తే అందరూ అలాగే కనబడుతున్నారు. మొట్టమొదట బస్సుస్టాపుకి ఒకావిడ వచ్చిందిలే. ఆవిడ వెనక ఓ కుర్రాడు. ఈ మధ్య పెద్దవాళ్ళు పిల్లలచేత దొంగ తనాలు చేయిస్తున్నారుటగా? ఆవిడ ఆ కుర్రాడి చెవిలో మెల్లిగా ఏదో చెప్పింది కూడాను."

"ఆ కుర్రాడి కెన్నేళ్ళుంటాయి?"

"మూడు నాలుగే ళ్ళుండవచ్చు."



పెద్ద కెమిస్టులు, డ్రగ్గిస్టులు అందరి వద్దను లభిస్తున్నది
ప్రకటన G. O Ms. No 1121 క్రింద అనుమతించబడినది



RATAN BATRA CV/TEL/01

రాజారావు పకపకా నవ్వాడు. "నాలు గేళ్ల పిల్లాడు జేబు ఎలా కొట్టేయగల డనుకొన్నావ్? అసలు వాడికి నీ జేబు అందుతుందా?"

నేను ఉడుక్కొన్నాను.

"పోనీ, వాళ్ల నొదిలీ. వాళ్ల తరవాత నలుగు రైదుగురు అమ్మాయిలు వచ్చారు. చూడ్డానికి కాలేజీ స్టూడెంట్సు లాగే ఉన్నారు. ఒకటే వికవికలూ, పకపకలూ. బస్సెక్కుతున్నప్పుడు ఒకమ్మాయి నన్ను గుద్దేసింది. పైగా, నేను సారీ చెబితే నా వైపు రుసరుస లాడుతూ చూసింది."

"అయితే ఆ అమ్మాయి తీయడాని కవకాశం ఉందంటావు?"

"చెప్పలేం. అన్నట్టు బస్సులో నా పక్కన ఓ ముసలాడు దాపురించాడులే!"

"ఇంకేం? వాణ్ణీ నీ లిస్టులో చేర్చేయ్."

సాయంత్రం అయిదవుతుండగా ఇద్దరం బయటికి వచ్చాం. నిన్నట్లా ఈవేళ బస్సుస్టాపు నిశ్శబ్దంగా లేదు. స్కూలు పిల్లలతోటీ, ఉద్యోగస్థులతోటీ కిటకిట లాడుతూంది.

ఇద్దరం వెళ్లి క్యూలో నిల్చొన్నాం.

"దొరా!" వెనక్కి తిరిగి చూశాను. ముసిల్ది! ఆ ముసిల్దే నిల్చుంది. "ఇట్నరా, దొరా." అనలది పిలవకపోయినా నేనే వెళ్లి నాలుగు జాడించేద్దును.

అది కొంగులో దోపుకున్న పాకెట్టు జాగ్రత్తగా నా కందించింది.

"ఇది నీదేనా, దొరా?" ఆత్రంగా దాని చేతిలోంచి పాకెట్ లాక్కొన్నాను.

"నీ దగ్గిరికి ఎలా వచ్చింది?" డబ్బు దొరికిన సంతోషంలో కోపం తెచ్చు కోడం కూడా మరిచిపోయాను.

"నిన్న నువ్వు దీన్ని నీ జేబునుంచి తీసినవు కద్దొరా? బస్సెల్లినంక మాత్తె ఈడిది పడున్నది. నీ యవ్వ, ఇదా దొర్దే అన్కొన్న. నిన్న నా మన్మడొచ్చిండు. ఇద్దొర్కిందిరా అని సూపిన. ఇప్పు డెల్లి ఇచ్చొద్దమన్నడు. నువ్వేడుంటవో తెల్వరు గంద. నువ్వు రోజు ఈడకే వత్తవు. ఇయ్యొచ్చని బద్రంగ దాచిన. డబ్బంతా ఉన్నదా, దొరా?"

నేను దాని మాటల్ని పూర్తిగా విన లేదు. నేను వీళ్లని గురించి ఎలా ఆలో చించాను! వీళ్లంతా స్వార్థపరులు, కుళ్లు మనుషులు, దొంగవెధవలు — మనస్సు అద్దం లాంటిదని రాజారావుతో అన్నాను. నా మన స్సెలాంటి అద్దం? వంకరటింకరగా ఉందా? నున్నగా ఉందా? అందులో పడ్డ ప్రతిబింబాలన్నీ వంకరగా ఉన్నా అందంగా ఉన్నాయని భ్రమపడ్డాను. ఇంక కళ్లు తెరవాలి. అద్దాన్నే నునుపు చేసుకోవాలి! ★